మాట్లాడుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తాం

- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ

మానకొండూర్, జనవరి 29: ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తామని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూర్ మండల సర్వసభ్య సమావేశం సోమవారం ఎంపీపీ ముద్దసాని సులోచన అధ్యక్షతన నిర్వహించారు. ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. పదవీకాలం ముగుస్తున్నందున చేసిన పనులకు బిల్లులు రావని సర్పంచులు ఆందోళన చెందవద్దని సూచించారు. సాధ్యమైనంత తొందరలో బిల్లులు ఇచ్చేందుకు సర్కారు సిద్ధంగా ఉన్నదని చెప్పారు. ప్రతి పంచాయతీ ఆఫీసులో సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని, ఇందుకు మానకొండూర్ మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. అనంతరం సర్పంచులను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాజేశ్వర్‌రావు, తహసీల్దార్ రాజు, సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సారార్ అధ్యాపకుడికి ఓయూ డాక్టరేట్

అందె శ్రీనివాస్

కమాన్‌చౌరస్తా, జనవరి 29 : జిల్లా కేంద్రానికి చెందిన ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ విభాగంలో అధ్యాపకుడుగా పనిచేసున్న అందె శ్రీనివాస్‌కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. 'ఆటోమేటిక్ బ్రెయిన్ స్ట్రోక్ క్లాసిఫికేషన్ అండ్ డిటెక్షన్ యూసింగ్ ఏఐ బేస్డ్ డేటా మైనింగ్ టెక్నిక్స్' అంశంపై ప్రొఫెసర్ డాక్టర్ జోసెఫ్ పీ మోసిగంటి పర్యవేక్షణలో ఈ పరిశోధన చేసినట్లు తెలిపారు. శ్రీనివాస్‌ను ప్రిన్సిపాల్ డాక్టర్ కే రామకృష్ణ, జీసీజీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కే సురేందర్ రెడ్డి, స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ అడెపు శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ రాజయ్య, ప్రమోద్‌కుమార్, డాక్టర్ మల్లారెడ్డి, డాక్టర్ ఎస్‌వోకుమార్, డాక్టర్ టీ మహేశ్, ఎం ఆంజనేయులు, తదితరులు అభినందించారు.

నాట్ ఒలింపియాడ్‌లో పారమిత విద్యార్థి సత్తా

విద్యార్థిని అభినందిస్తున్న ప్రసాద రావు

కమాన్‌చౌరస్తా, జనవరి 29: నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్ అలయెన్స్ (నిసా) ఆధ్వర్యంలో నిర్వహించిన నాట్ ఒలింపియాడ్ లెవెల్-2 పరీక్షలో కరీంనగర్ పారమిత హెరిటేజ్ స్కూల్ తొమ్మిదో తరగతి విద్యార్థి హార్థిక్ గోయల్ సత్తా చాటారు. జాతీయస్థాయిలో ప్రథమ స్థానం సాధించాడని ప్రిన్సిపాల్ రితేశ్ మెహతా సోమవారం పేర్కొన్నారు. అలాగే, 12 మంది పారమిత విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారని వెల్లడించారు. వీరిని స్కూల్ చైర్మన్ డాక్టర్ ఈ ప్రసాదరావు అభినందించారు.

సార్లూ.. సమస్యలు పరిష్కరించరూ!

- ప్రజావాణికి 207 అర్జీలు

కలెక్టరేట్, జనవరి 29: 'ప్రజాపాలనలో రేషన్ కార్డులకు దరఖాస్తు తీసుకోలేదని.. వృద్ధాప్యంలో ఉన్న తనను కొడుకు పట్టించుకోవడం లేదని.. అమ్మిన భూమికి డబ్బులు ఇవ్వడంలేదని..'ఇలా సోమవారం కరీంనగర్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణికి ప్రజల నుంచి దరఖాస్తులు వెల్లువెత్తాయి. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన 207 మంది నుంచి అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్ అర్జీలు తీసుకున్నారు. ఇందులో కొన్నింటిపై వెంటనే స్పందించి సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వారంవారం వచ్చే అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. కాగా, ప్రజావాణికి వచ్చిన పలువురిని పలుకరించగా తమ గోడు వెళ్లబోసుకున్నారు.

◄ అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్

కొడుకు పట్టించుకోవడం లేదు..

నేను సంపాదించిన ఆస్తి పంచుకున్న నా పెద్ద కొడుకు వృద్ధాప్యంలో ఉన్న నన్ను పట్టించుకోవడం లేదు. నేను కట్టుకున్న ఇంటిలో చిన్న కొడుకుతో కలిసి ఉంటున్న. నాపై పలుమార్లు దాడి చేసి వేధించాడు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. నా పెద్దకొడుకుతో ప్రాణహాని ఉన్నది. అధికారులు దయతలచి కొడుకు నుంచి కాపాడాలె.

- నోముల రాజయ్య, కొత్తపల్లి (తిమ్మాపూర్)

డబ్బులడిగితే దౌర్జన్యం చేస్తున్నారు..

పదేండ్ల కిందట నా భూమిలో కొంత భాగం మా ఊరిలోని బుర్ర రాజయ్యకు అమ్మిన. డబ్బులు మొత్తం ముట్టక ముందే చనిపోయిండు. మిగతా మొత్తం కోసం రాజయ్య బిడ్డను అడిగితే, నాపై తన కుటుంబ సభ్యులతో కలిసి దౌర్జన్యం చేసింది. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే, ఎస్ఐ పిలిపించి మందలించడంతో, డబ్బులు చెల్లిస్తామని చెప్పారు. కానీ ఇప్పటివరకు ఇవ్వలేదు. అధికారులు నాకు న్యాయం జేసి డబ్బులు ఇప్పించాలె.

-హన్మంతరెడ్డి, గునుకుల కొండాపూర్ (గన్నేరువరం)

నాలుగేండ్లలోనే ముప్పై ఏండ్ల అభివృద్ధి

- కరీంనగర్ బల్దియా సర్వసభ్య సమావేశంలో మేయర్ సునీల్‌రావు

మాట్లాడుతున్న మేయర్ సునీల్‌రావు

కార్పొరేషన్, జనవరి 29: నగరంలో ముప్పై ఏండ్లలో జరగని అభివృద్ధిని నాలుగేండ్లలోనే చేశామని కరీంనగర్ మేయర్ సునీల్‌రావు అన్నారు. సోమవారం మేయర్ అధ్యక్షతన కరీంనగర్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఇందులో ఎజెండాలోని 22 అంశాలను ఆమోదించారు. ఈ సందర్భంగా సభ్యులు ఆయా డివిజన్లలోని సమస్యలను ప్రస్తావించారు. రోడ్లు, మౌలిక సదుపాయాల కల్పనపై సభ దృష్టికి తెచ్చారు. అవుట్ సోర్సింగ్ కార్మికులకు నాలుగు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను చెల్లించాలని కార్పొరేటర్ కంసాల శ్రీనివాస్ కోరారు. ఈ సమావేశంలో మేయర్ మాట్లాడారు. మాజీ మంత్రి గంగుల, మాజీ ఎంపీ వినోద్ సహకారంతో నగరాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేశామని చెప్పారు. స్మార్ట్‌సిటీ నిధులతో అన్ని డివిజన్లలో సుందరీకరణ పనులు చేపట్టామన్నారు. రూ. 132 కోట్ల సీఎం అస్యూరెన్స్ నిధులతో చేపట్టిన పనులు కొనసాగుతున్నాయన్నారు. శివారు డివిజన్లు, విలీన గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెట్టామని పేర్కొన్నారు. మహనీయులను గౌరవించుకోవడం మన బాధ్యత అని, వన్‌టౌన్ చౌరస్తా హైలాండ్ జంక్షన్‌ను సుందరీకరించి తెలంగాణ తల్లి విగ్రహం, చొక్కారావు విగ్రహాలను యథాస్థానంలో ఏర్పాటు చేస్తామన్నారు. సమావేశంలో కమిషనర్ శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ చల్లా స్వరూపరాణి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు బీజేపీ కార్పొరేటర్ వత్తాసు..

సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మద్దతుగా బీజేపీ కార్పొరేటర్ పెద్దపల్లి జితేందర్‌రెడ్డి వత్తాసు పలికారు. అసెంబ్లీ ఎన్నికల టైంలో పొన్నంను బీఆర్ఎస్ నాయకులు స్క్రాప్ అంటూ హేళన చేశారని, కానీ ఆయన మంత్రి అయ్యారన్నారు. దీనిపై బీఆర్ఎస్ నాయకులు ఏం మాట్లాడుతారని ప్రశ్నించారు. కాగా, బీఆర్ఎస్ కార్పొరేటర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎన్నికల అంశాలు సర్వసభ్య సమావేశంలో ఎందుకంటూ నిలదీశారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటనే విషయం అందరికీ అర్థమైందన్నారు. కాగా, మేయర్ స్పందిస్తూ ఏ పార్టీ అధికారంలో ఉన్నా అభివృద్ధి పనులకు నిధులు కావాలని అడుగుతామన్నారు.

సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న పాలకవర్గ సభ్యులు

కొనసాగుతున్న జేఈఈ మెయిన్స్

తిమ్మాపూర్, జనవరి 29: ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జేఈఈ మెయిన్స్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. మండలంలోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాల, వాగేశ్వరి కాలేజీలోని అయాన్ డిజిటల్ జోన్, జేఎన్‌టీయూహెచ్ మంథని కళాశాల, అల్ఫోర్స్ ఉమెన్స్ పీజీ కళాశాల, వివేకానంద పీజీ, వాణీనికేతన్ పీజీ కళాశాలల్లో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో ఉదయం, సాయంత్రం రెండు విడుతల్లో పరీక్షలు నిర్వహించారు. మొత్తం 1309మంది విద్యార్థులకు గాను ఉదయం 1289మంది, మధ్యాహ్నం 1282మంది పరీక్షలకు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాలను జిల్లా అధికారులు, పరీక్షల కోఆర్డినేటర్ లలితాకుమారి పర్యవేక్షించారు.

దళితబంధును కొనసాగించాలి

శంకరపట్నం, జనవరి 29: దళితబంధు పథకాన్ని కొనసాగించాలని ప్రగతి దళిత యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొజ్జ భిక్షపతి, కొంకట చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శంకరపట్నంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వెనుకబడ్డ దళితుల బతుకుల్లో వెలుగులు నింపేందుకు కేసీఆర్ సర్కారు దళితబంధు పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. ఇలాంటి బృహత్తర పథకాన్ని కాంగ్రెస్ సర్కారు కొనసాగించాలని కోరారు. ఇక్కడ బెజ్జంకి శివరంజన్, బొజ్జ అనిల్, బొజ్జ అరుణ్‌కుమార్, మెరుగు ఉదయ్, మెరుగు సురేశ్, తాళ్లపల్లి నరేశ్ ఉన్నారు.

ఎంఐఎం ఎమ్మెల్సీకి ఘన స్వాగతం

కలెక్టరేట్, జనవరి 29: నగరంలో పేదలకు ఎంఐఎం అందిస్తున్న సేవలు అభినందనీయమని ఆ పార్టీ ఎమ్మెల్సీ మీర్జా రహమత్ బేగ్ అన్నారు. సోమవారం ఆయన నగరంలోని దారుసలాంను సందర్శించారు. ఎమ్మెల్సీకి ఎంఐఎం నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు ప్రజాసమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇక్కడ నాయకులు అబ్బాష్ సమీ, బర్కత్ అలీ, మొయిజుద్దీన్ ఖాద్రీ యూసుఫ్, కమ్రొద్దీన్, ఇబ్రహీంత, అలీబాబా, అజర్ దబీర్, సాబిద్, బాల్‌రాజ్ ఉన్నారు.

జాతర ఏర్పాట్లను పరిశీలించిన చైర్మన్

జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు

జమ్మికుంట, జనవరి 29: మున్సిపల్ పరిధిలోని కేశవాపూర్‌లో సమ్మక్క-సారలమ్మ జాతర సందర్భంగా భక్తుల సౌకర్యం కోసం సిబ్బంది చేస్తున్న ఏర్పాట్లను సోమవారం మున్సిపల్ చైర్మన్ తక్కళ్ల పెల్లి రాజేశ్వర్‌రావు పరిశీలించారు. చెతాచెదారం, ముళ్లపొదలు తొలగించాలని సిబ్బందికి సూచించారు. అనంతరం చైర్మన్ అమ్మవార్లను దర్శించుకున్నారు. కొబ్బరికాయ కొట్టి ఏర్పాట్లను ప్రారంభించారు. తర్వాత మొక్కులు చెల్లించుకున్నారు. ఆయన వెంట స్థానిక కౌన్సిలర్ పాతకాల రమేశ్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ సదానందం తదితరులున్నారు.

స్టాఫ్‌నర్స్‌గా రేకొండ యువతి

తేజ దీప్తి

చిగురుమామిడి, జనవరి 29: ప్రభుత్వం విడుదల చేసిన స్టాఫ్ నర్స్ ఫలితాల్లో రేకొండ గ్రామానికి చెందిన దుడ్డేల తేజ దీప్తి ఎంపికైంది. ఆమె ఎంఎస్సీ నర్సింగ్ ను కరీంనగర్‌లోని ప్రతిమ నర్సింగ్ కాలేజీలో పూర్తిచేసింది. ప్రస్తుతం చల్మెడ ఆనందరావు మెడికల్ కాలేజీలో లెక్చరర్‌గా పని చేస్తూ ఉద్యోగాన్ని సాధించింది. తేజదీప్తిని మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ చాడ శ్రీధర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ దుడ్డెల లక్ష్మీనారాయణ, సర్పంచ్ పిట్టల రజిత, ఎంపీటీసీలు చాడ శోభ, కొత్తూరు సంధ్య అభినందించారు.

ఎస్సీ 57 ఉప కులాలను ఆదుకోవాలి

హుజూరాబాద్‌టౌన్, జనవరి 29: రాష్ట్రంలోని ఎస్సీ 57 ఉపకులాలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని తెలంగాణ ఎస్సీ 57 ఉప కులాల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి సిరిపాటి వేణు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తమ సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డిని త్వరలో కలిసి వినతి పత్రం అందజేస్తామని తెలిపారు.

బాల్యమిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం

శ్రీనివాస్ కుటుంబానికి నగదు అందజేస్తున్న మిత్రులు

గన్నేరువరం, జనవరి 29: హఠాన్మరణం చెందిన బాల్యమిత్రుడి కుటుంబానికి స్నేహితులు, చదువు చెప్పిన గురువులు ఆర్థిక సాయం అందించారు. మండలంలోని మాదాపూర్‌కు చెందిన గొట్టిముక్కుల శ్రీనివాస్ (55) ఈ నెల 15న గుండెపోటుతో మరణించాడు. అతడిది నిరుపేద కుటుంబం కావడంతో నేదునూర్ ప్రైమరీ స్కూల్‌లో శ్రీనివాస్‌తో కలిసి చదువుకున్న 1981-82 ఏడో తరగతి బ్యాచ్ విద్యార్థులు, పూర్వపు గురువులు రూ. 20,600 పోగు చేశారు. సోమవారం మదాపూర్‌కు వెళ్లి శ్రీనివాస్ భార్య చంద్రకళకు అందజేశారు. ఇక్కడ పూర్వపు టీచర్లు హనుమంతరెడ్డి, విద్యాసాగర్ ఉన్నారు.

పాత్రికేయుడికి యస్‌టీవీ నీళవో ఆర్థిక సాయం అందజేత

వీణవంక, జనవరి 29: మండల కేంద్రానికి చెందిన పాత్రికేయుడు పత్తి కొండల్‌రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురికాగా, యస్‌టీవీ నీళవో పాడి ఉదయ్‌నందన్‌రెడ్డి సోమవారం తన సిబ్బంది, మాజీ ప్రజాప్రతినిధుల ద్వారా రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కో ఆప్షన్‌మెంబర్ హమీద్, మాజీ జడ్పీటీసీ దాసారపు ప్రభాకర్, మాజీ సర్పంచ్ చిన్నాల అయిలయ్య, నాయకులు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపిక

తిమ్మాపూర్, జనవరి29: ఎల్ఎండీ కాలనీలోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ చివరి లాస్ట్ ఇయర్‌కు చెందిన 8మంది విద్యార్థులకు 'నో బ్రోకర్ హుడ్' కంపెనీలో ఉద్యోగాలు వచ్చినట్లు విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేశ్‌రెడ్డి తెలిపారు. సంస్థ ఇటీవల నిర్వహించిన ఇంటర్వ్యూలో ప్రతిభ చూపి ఉద్యోగాలు సాధించారన్నారు. వీరికి రూ.3.2లక్షల వార్షిక వేతనం ఉంటుందని చెప్పారు. సోమవారం కళాశాల ఆవరణలో విద్యార్థులను రమేశ్‌రెడ్డితో పాటు ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, హెచ్‌వోడీ డాక్టర్ హరీశ్ అభినందించారు.

డ్రాగన్ ఫ్రూట్ తోట పరిశీలన

గన్నేరువరం, జనవరి 29: మాదాపూర్‌లో కళ్లెం ముత్యంరెడ్డి సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్ తోటను అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి సోమవారం పరిశీలించారు. జంగపల్లిలో కర్ర శ్రీకాంత్‌రెడ్డి అనూష సాగు చేస్తున్న బంతి, చామంతి తోటలు గుండ్లపల్లిలో జామ తోటను సందర్శించారు. ఈ సందర్భంగా రైతులను అభినందించారు. ఇక్కడ డీఆర్డీఏ శ్రీలతారెడ్డి, అడిషనల్ డీఆర్డీఏ సంధ్యారాణి, ఎంపీడీవో స్వాతి, ఎంపీవో నరసింహారెడ్డి తదితరులున్నారు.

మత్స్యపారిశ్రామిక సంఘం నూతన కమిటీ

చొప్పదండి, జనవరి 29: మత్స్యపారిశ్రామిక సహకార సంఘం చొప్పదండి నూతన కమిటీని అధికారి రాజు సమక్షంలో సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పిట్టల వెంకటేశ్, ఉపాధ్యక్షుడిగా చీకట్ల వీరయ్య, సెక్రటరీగా పిట్టల రాజుకుమార్, డైరెక్టర్లుగా నూనె చందు, పిట్టల అంజయ్య, చిల్ల కనకయ్య, బీనవేని రాములు, చిల్ల సంతోష్ కుమార్ ఎన్నికయ్యారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. 9640468899 / 9640258899.
NT-319424-All

NAME OF CHANGE

★Venisetti Ramesh S/o Anjaneyulu H.No. 20-224, Vidyanagar, Huzurabad Town & Mandal, Karimnagar Dist, TS, my surname was Changed as **Venishetti Ramesh S/o Anjaneyulu** As per Aadhar Card.
NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సుముఖమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
లైన్ ఎక్స్‌ట్రా చైర్జీ 50/- మాత్రమే
3+1 ఫ్రీ ఆఫర్
ప్రకటనల సూచనలు...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

సర్పంచుల సేవలు ప్రశంసనీయం

సన్మానం పొందిన సర్పంచులతో ప్రజా ప్రతినిధులు, అధికారులు

కొత్తపల్లి, జనవరి 29 : గ్రామాల అభివృద్ధిలో సర్పంచుల సేవలు ప్రశంసనీయమని, వారి సహకారంతో కొత్తపల్లి రెండుసార్లు ఉత్తమ మండలంగా ఎంపికైందని ఎంపీపీ పిల్లి శ్రీలతామహేశ్‌గౌడ్ అన్నారు. పదవీకాలం పూర్తయిన నేపథ్యంలో మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లను సోమవారం ఎంపీపీ, ఎంపీడీవోలు ఘనంగా సత్కరించారు. అనంతరం జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్టల కరుణ, ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీవో శ్రీనివాస్, ఏపీవో స్పందన ఉన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ చేయాలి

కొత్తపల్లి, జనవరి 29 : మండలంలోని ఎలగందుల పంచాయతీలో నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డ సర్పంచ్, కార్యదర్శిపై విచారణ జరిపించాలని ఎంపీటీసీ మంద రమేశ్‌గౌడ్ ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. ఫాగింగ్ మెషిన్ కొనుగోలు చేసినట్లుగా పంచాయతీ సాధారణ నిధుల నుంచి రూ 79, 385లను చెక్ ద్వారా చెల్లింపులు చేశారని, ఇప్పటికీ 16 నెలలు గడిచినా ఫాగింగ్ మెషిన్ గ్రామానికి రాలేదన్నారు. సర్వే నెం 12లోని ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టి సస్పెండ్ అయిన గ్రామ కార్యదర్శి విధుల్లో కొనసాగుతున్నాడని ఆరోపించారు.

చేనేత ఐక్య వేదిక నియోజకవర్గ అధ్యక్షుడిగా సాయి

హుజూరాబాద్‌టౌన్, జనవరి 29: రాంపూర్ గ్రామానికి చెందిన పద్మశాలీ యువజన నాయకుడు కుడికాల సాయి తెలంగాణ చేనేత ఐక్య వేదిక హుజూరాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడిగా నియామకమయ్యారు. ఈ మేరకు ఐక్య వేదిక అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సాయికి పలువురు చేనేత ఐక్య వేదిక నాయకులు, పద్మశాలీ సేవాసమితి నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

జోన్ స్థాయి క్రీడల్లో గురుకుల విద్యార్థుల ప్రభంజనం

హుజూరాబాద్‌టౌన్, జనవరి 29: ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కరీంనగర్ జోన్ స్థాయి (కరీంనగర్, జగిత్యాల, సిరిసిల్ల, పెద్దపల్లి) టగ్ ఆఫ్ వార్ పోటీల్లో హుజూరాబాద్(వీణవంక)కు చెందిన మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థులు సత్తాచాటారు. అండర్-14, 17, 19 విభాగాల్లో విజయం సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బీ నరేశ్ విద్యార్థులతో పాటు వారిని తీర్చిదిద్దిన పీఈటీ భరత్‌ను అభినందించారు.

విద్యార్థులకు గ్రీన్‌బోర్డ్ స్పంపిణీ

హౌసింగ్‌బోర్డుకాలనీ, జనవరి 29: గణతంత్ర దినోత్సవం సందర్భంగా బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది నగరంలోని హౌసింగ్‌బోర్డు కాలనీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గ్రీన్ బోర్డ్స్, సౌండ్ బాక్స్, కంపాక్స్ బాక్స్, స్టేషనరీని పంపిణీ చేశారు. హెడ్మాస్టర్, టీచర్లు, బ్యాంకు చీఫ్ మేనేజర్ కేడీ సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

హౌసింగ్‌బోర్డు కాలనీలోని పాఠశాలకు స్టేషనరీని అందిస్తున్న బ్యాంక్ ఆఫ్ బరోడా సిబ్బంది

సమస్యలపై గళమెత్తే నేతనే గెలిపించుకుందాం



ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఓటు ప్రాధాన్యతను వివరిస్తున్న జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ పొన్నం అనిల్

కార్పొరేషన్, జనవరి 29: ప్రజాసమస్యల గళమెత్తే నాయకుడు, విద్యావంతుడైన బీ వినోద్‌కుమార్‌ను ఎంపీగా గెలిపించుకుందామని జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ పొన్నం అనిల్‌కుమార్‌గౌడ్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. సోమవారం వినోద్‌కుమార్ ప్రచురించిన ఓటరు అవగాహన కరపత్రాలను స్థానిక ఎస్సారార్ డిగ్రీ, పీజీ కాలేజీలో పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు గతంలో ఎంపీగా వినోద్‌కుమార్ చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. మంచి నేతను ఎన్నుకున్నప్పుడే బంగారు భవితకు బాటలు పడతాయని చెప్పారు. కార్యక్రమంలో ఎస్‌యూ బీఆర్ఎస్వీ ఇన్‌చార్జి చుక్క శ్రీనివాస్, నగర అధ్యక్షుడు బొంకూరి మోహన్, సోమిరెడ్డి రాజానరేశ్‌రెడ్డి, పరశురాములు గౌడ్, ఎస్సారార్ కళాశాల అధ్యక్షుడు విక్రమ్ ఉన్నారు. బీఆర్ఎస్వీ నాయకుడు జక్కుల నాగరాజు ఆధ్వర్యంలో నగరంలోని కొత్త ఓటరు నమోదు, ఓటు హక్కు వినియోగంపై నగరంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్‌లో సమస్యలపై గళమెత్తే నాయకుడికి ఓటు వేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు ద్యావ మధుసూదన్‌రెడ్డి, సత్తినేని శ్రీనివాస్, గవ్వ వంశీధర్‌రెడ్డి, బండ వేణు, సాయికృష్ణ, ప్రదీప్, శ్రవణ్, తరుణ్, యశ్వంత్, ఓంకార్, స్వామి, పర్శరాం, సందీప్, వేణు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య పటిష్టతకు ఓటే కీలకం

ఈవీఎంలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్, ఆర్డీవో

కలెక్టరేట్, జనవరి 29: దేశంలో ప్రజాస్వామ్య పటిష్టతకు ఓటే కీలకమని, అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ అన్నారు. కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఈవీఎంల ప్రదర్శన కేంద్రాన్ని సోమవారం ఆర్డీవో మహేశ్వర్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్లను సంసిద్ధులను చేసేందుకే జిల్లాలోని కరీంనగర్, మానకొండూర్, హుజూరాబాద్, చొప్పదండి, కలెక్టరేట్‌లో ఈ ప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో గడ్డం సుధాకర్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కాళీచరణ్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ కరాటేలో గోజిరాయ్ విద్యార్థుల సత్తా

కొత్తపల్లి, జనవరి 29 : హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో ఆదివారం జరిగిన అంతర్జాతీయస్థాయి కరాటే పోటీల్లో కరీంనగర్‌కు చెందిన ఇంటర్నేషనల్ గోజిరాయ్ కరాటే అకాడమీకి విద్యార్థులు సత్తా చాటారు. ఓవరాల్ చాంపియన్‌షిప్‌తో పాటు బంగారు పతకాలు సాధించినట్లు చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ అన్వర్‌ఖాన్ తెలిపారు. సైదా షేజా సాదత్, జోయా ఆనం ఆదీబా, బీ సాయిజగదీశ్, మయాంక్, ప్రణవ్, వరుణ్, అక్షిత్, అఖిల్, సంద ఉన్నతి, తంజీలా కౌషర్, సఫా సుల్తానా, అఫాన్‌లు కటాస్, స్పారింగ్ విభాగాల్లో బంగారు పతకాలు సాధించారన్నారు. సినీ హీరో సుమన్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్నారు. వీరిని కరాటే మాస్టర్లు అభినందించారు.

ఎన్‌క్వాస్‌కు కొండపాక సబ్‌సెంటర్ ఎంపిక

వీణవంక, జనవరి 29: కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఎన్‌క్వాస్ (నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్)కు కొండపాక సబ్‌సెంటర్ ఎంపికైంది. గత సం